

# విలువలు

బెహరా
వెంకటసుబ్బారావు

పోస్టుమన్ ఉత్తరం అందించి పోయాడు. కోడలు కవరు చించి చదువుతూంటే పార్వతమ్మ ఆత్రుతగా సమీపించారు.

"ఎవరి దగ్గర్నుంచే ఉత్తరం?"

ఏమీ మాట్లాడకుండ కాంత ఉత్తరం చదవటం ముగించింది.

"విశాఖపట్నం బావగారి దగ్గర్నుంచి!" అంది ముక్తసరిగా. కవరుని నాలుగు మడతలు పెట్టి టేబిల్ మీదకి విసిరింది.

"పెద్దాడి దగ్గర్నుంచా! ఏవిటి విశేషాలు? అంతా బావున్నారా? ఆ మధ్య రామానికి జ్వరం అని రాశాడు!"

ఆత్రుతగా అడిగారు పార్వతమ్మగారు.

"ఆ విషయం ఏమీ రాయలే దత్తయ్య గారూ!" అంది, రేడియో దగ్గరకుపోతూ.

పార్వతమ్మగారికి కోడలుమీద కోపం వచ్చింది, ఆమె నిర్లక్ష్యానికి.

"మరి ఏవిటి రాసాడే? అంత పెద్ద ఉత్తరం! ఇలా పడేయ్! నే చదువు కొంటా!" అంటూ చేతులు జాచారు! మడిగా వుండటం వల్ల టేబిలు మీది ఉత్తరం తీసుకోలేదు.

"ఎప్పుడూ ఏవో గొడవలు!" విసుక్కుంటూ ఉత్తరాన్ని అత్తగారి చేతుల్లో పడేసింది.

ఇంతలో పక్క వాటాలోవున్న డాక్టరు గారి భార్య రావడంతో బిజీ అయిపోయింది కాంత.

"రండక్కయ్య గారూ! ఎప్పుడేవిటి పెళ్ళి ప్రయాణం?" ఆదరంగా ఆహ్వానించి గదిలోనికి తోడ్కొని వెళ్ళింది కాంత. పార్వతమ్మ గారు ఉత్తరం తీసుకొని

పంటింట్లోకి పోయారు కళ్ళజోడు పెట్టుకొని తిరిగ్గా చదువుకోడానికి.

*　　*　　*

రాత్రి కొడుకు భోజనం చేస్తూంటే దగ్గరగా పీట వేసుకొని కూర్చొంటూ అడిగారు పార్వతమ్మగారు.

"అన్నయ్య రాసిన ఉత్తరం చూసావురా?" అని.

"చదివానమ్మా!"

"ఏం రాసాడురా?"

"మీరూ చదివారు కదా! మరలా అడుగుతారేం?"

ఎదురు ప్రశ్న వేసింది శాంత భర్తకు ఆవకాయ వేస్తూ. కొడుకు ఏమీ సమాధానం చెప్పకపోవడం ఆమెకు నచ్చలేదు!

"ఏవిటో వాడి రాతే బోధపడదే తల్లి-మధ్య మధ్య ఇంగిలీషు ముక్కలు! ... ఏవిటో డబ్బు అంటాడు! అది మాత్రం అర్థం అయింది. ఏవిట్రా రావుడూ రాశాడు?"

మరలా కొడుకుని అడిగారు. అంత వరకూ మంచినీళ్ళు తాగుతున్న రామారావు గ్లాసు కింద పెడుతూ అన్నాడు.

"అన్నయ్యకి ఎలాగైనా జాగ్రత్త తక్కువమ్మా! కేషియర్ కదా జాగ్రత్తగా వుండొద్దూ! మొన్న జీతాలు రోజున కేష్‌లో వెయ్యి రూపాయలు తక్కువొచ్చాయట! ఎవరికి ఎక్కువ యిచ్చేసాడో ఏమో! అంత డబ్బు అర్జంటుగా ఎవరిస్తారు? తన జీతంలో కొంత కట్టగా యింకా అయిదు వందలు తక్కువయాయిట. అర్జంటుగా ఎలాగయినా టెలిగ్రాం మని ఆర్డరు చేయమన్నాడు!"

అని ఆగాడు.

"ఇక్కడ మనకేదో బేంకులో బేలన్సు మూలుగుతోందని ఆయన వుద్దేశం కాబోలు!" అందుకొంది శాంత భర్తకు పెరుగు వడ్డిస్తూ.

"అదేవిటే శాంతా అలా అంటావ్? అన్నదమ్ములు కదామరి' 'అన్నదమ్ములూ అరిటాకూ' అన్నారు. అరటి ఆకు పాయలు రెండూ కల్సి ఉంటేనే అందం. ఏ పాయ చిరిగిపోయినా ఆకు అందం పోతుంది. ఎవరూ యిష్ట పడరు కూడా. అన్నదమ్ములు అన్యోన్యంగా వుండాలి. ఒకర్ని ఒకరు ఆదుకోవాలి! వీడు వాడికీ యిస్తాడు - వాడు వీడికీ యిస్తాడు. అడవాళ్ళం యిలాంటి వాటిలో జోక్యం చేసుకోకూడదమ్మా!"

నెమ్మదిగా మందలించబోయారు కోడల్ని.

"మీ కెప్పుడూ పెద్ద కొడుకంటేనే యిష్టం! మేము ముష్టి చిప్ప పట్టుకొన్నా మీకు పరవాలేదు!"

# 1976 నల ఉగాది కథల పోటీ సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథల జాబితా

| | | |
|---|---|---|
| 1. ఒకరిలాంటి మువ్వు | — | మైనంపాటి భాస్కర్, సికింద్రాబాద్ |
| 2. గాలిరథం | — | ఆర్. వసుంధరాదేవి, అనంతపురం |
| 3. విలువలు | — | బెహరా వెంకట సుబ్బారావు, రెడ్డిపల్లి అగ్రహారం |
| 4. అమ్మకం | — | ముప్పిడి ప్రభాకరరావు, హైదరాబాద్ |
| 5. మూగప్రేమ | — | కాకాని కమల, సూర్యాపేట |
| 6. యాన్టీ సోషల్ ఎలిమెంట్ | — | విమలా రామం, న్యూఢిల్లీ |
| 7. నీళ్లు | — | గోవిందరాజు సీతాదేవి, హైదరాబాద్ |
| 8. తెగింపు | — | కొడవంటి కాశీపతిరావు, విజయనగరం |
| 9. నేను రాముణ్ణి కాను | — | యస్. కాశీవిశ్వనాథ్, విశాఖపట్నం |
| 10. బండి | — | తమ్మిశెట్టి రామారావు, ఎలమంచిలి |
| 11. చీకటి | — | డి. కామేశ్వరి, భువనేశ్వర్ |
| 12. జారిన బ్రహ్మముడి | — | జి. ఎస్. సూరి, మద్రాసు |
| 13. వేగం | — | వి. రాజారామమోహనరావు, హైదరాబాద్ |
| 14. క్వో - వాడిస్ | — | మంథా వెంకట రమణారావు, దూక్కెలా |
| 15. నోము ఫలం | — | యస్. సత్యవాణి, గుంటూరు |
| 16. పాముల పందిరి | — | పైడిపాటి సుబ్బరామశాస్త్రి, విజయవాడ |
| 17. నీళ్లు | — | గుడిసేవ సుందరరామయ్య, మచిలీపట్నం |
| 18. నటించాడు | — | ప్రతాప రవిశంకర్, గుంటూరు |
| 19. ఆమె వలచిన అతడు | — | వై. అమృతవల్లి, మచిలీపట్నం |
| 20. ఆకలి కథ | — | కొంపెల్ల విశ్వం, హైదరాబాద్ |
| 21. పెద్ద గుండె | — | యస్. సీతాలక్ష్మినాయుడు, శ్రీకాకుళం |
| 22. నాన్న డబ్బు పంపు | — | వి. ఆర్. ప్రతాప్, హైదరాబాద్ |
| 23. ఋణానుబంధం | — | ద్వివేదుల సోమనాథశాస్త్రి, బిలాస్‌పూర్ |
| 24. అసలు మనిషి | — | ఇసుకపల్లి దక్షిణామూర్తి |
| 25. తలుపులు | — | "చంద్ర", హైదరాబాద్ |
| 26. ఇది మా కథ | — | సి. శ్యామ్ విశాఖపట్నం |
| 27. జి. టి. ఎక్స్‌ప్రెస్ | — | ఎ. వేం. రాఘవరావు, హైదరాబాదు |
| 28. అమానుషులు | — | బొమ్మ హేమాదేవి, హైదరాబాదు |
| 29. నైవేద్యం | — | జె. సుబ్బలక్ష్మి, హైదరాబాదు |
| 30. నెత్తురు కూడు | — | జాతశ్రీ, ఎల్లెందు |
| 31. ఆ వేకువ చనిపోయింది | — | "వంశీ", విశాఖపట్నం |
| 32. శరన్మేఘంలో నీటి చుక్క | — | "రేవతి", అన్నన్‌సోల్ |
| 33. మూగమోసం | — | దేవరాజు మహారాజు, భోనగిర్ |
| 34. బీదోళ్ళ సదువు | — | తమ్మినేని అక్కిరాజు, దువ్వ |
| 35. మిడతలు | — | మహీధర రామశాస్త్రి, దూక్కెలా |

ఈ కథల ప్రచురణ జాబితా వ్రాసిన క్రమంలో జరుగుతుంది. ఆయా రచయిత(త్రు)లకు ఉత్తర రూపంగా వేరే తెలియపర్చడం లేదు.

—ఎడిటర్.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

"ఆంధ్రజ్యోతి"
దినపత్రికనే చదవండి

ఉబ్బసానికి
మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్‌వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభునాథ్‌గారి మనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్‌చే(పేదవారికి) పంచిపెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీశంభునాథ్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకుపైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళమీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనంపొందారు. ఈ మూలికకోసం ఇంగ్లీసులో మాత్రమే వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్ లాల్
5. హరలాల్ దాస్ లేన్.
(జోరాబగన్ పార్క్). కలకత్తా-6.


అంటూ కోపంగా భర్తవైపు చూసింది. రామారావుకూడా భార్య ధోరణి నచ్చలేదు!"

"ఏవిటి శాంతా! ఇప్పుడు అమ్మ ఏవిటందనీ? ఆడవాళ్ళకీ అందులోనూ కోడళ్ళకి యిలాంటి విషయాల్లో జోక్యం అనవసరం! నా అభిప్రాయంకూడా అదే! నిన్నేమైనా సలహా అడిగిందా ఏమైనానా? ఎందుకలా అరుస్తావ్?"

"అనండనండి! మీరూ నన్నేఅంటారు. అందుకే నేనింత లోకువయిపోయానీ కొంపలో! మీ తల్లీ కొడుకు లెప్పుడూ వొక్కటే!" ఏడ్పులంకించుకొంది శాంత. మరలా పార్వతమ్మగారు కలగజేసుకున్నారు.

"ఏవిటి శాంతా! చిన్న పిల్లలా ఏడుస్తావ్! తల్లికి పిల్లలందరూ ఒక్కటేనే! ఒకరికి కష్టం వచ్చినప్పుడు రెండో వాణ్ణి ఆదుకోమని ఏ తల్లైనా అంటుంది. నీకింకా తేలీదులే. నీకూ ఉన్నారుగా పిల్లలు! పెద్దదాని వయాక నీకూ తెలుస్తుంది కడుపు తీపి!"

"అంటే నా పిల్లలకీ యిలాంటి బాధలు రావలనీ, నేనూ బాధపడాలనీనేనా మీ ఉద్దేశం?"అంటూ కోపంగా లేచి నుంచుంది శాంత.

"అయ్యో అయ్యో! చూడరా రావుడూ! ఎలాంటి అర్థాలు తీస్తోందో! నేను మాట్లాడలేనురా నీ పెళ్ళాంతో! ఇంకా ఏమైనా అంటే భోజనం మానేస్తుంది. నాకెందుకు ఆ పాపం! ఉత్తరం చదివావుగా! ఎలా తోస్తే అలా చెయ్యి బాబూ! నా పలహారం అయిపోయింది! పిల్లలు వొంటరిగా పడుకొన్నారు. నేపోతా!" అంటూ లేచి వెళ్ళిపోయారు పార్వతమ్మగారు ఏమీ చెప్పలేని స్థితిలో వుండిపోయాడు రామారావు. భార్య ధోరణి అతనికీ నచ్చలేదు.

* * *

ఏవిటలా ఆలోచిస్తున్నారు?" గదిలోకి ప్రవేశిస్తూ భర్తని ప్రశ్నించింది శాంత.

"భోజనం చేసావా?" తిరిగి ప్రశ్నించాడు.

"ఆఁ"

"అమ్మ ఏం చేస్తోంది?"

"ఏం? పిలవమంటారా?"

"వద్దులే! నిద్రపోయిందో లేదో అని అడిగా!"

"ఆమె కంత వేగంగా నిద్రపట్టదులెండి! ఈ వేళ అసలే పట్టదు! మనం ఏమి మాట్లాడుకొంటున్నామో వినాలిగా!"

"శాంతా! ఏవిటా మాటలు! అమ్మ అంటే ఎందుకంత ద్వేషం?" చిన్నగా అరిచాడు.

"పెద్దకొడుకంటే ఆమెకెందుకు అంత అభిమానం?"

"మనమంటే అభిమానం లేదా?"

"ఉంది! కానీ ఎప్పుడూ వాళ్ళమాటలే! పెద్ద కొడుకూ కోడలు మహా ఉత్తములు అయినట్లు మాట్లాడతారు! ఆమెను వాళ్ళు పువ్వులలో పెట్టి పూజిస్తారట! ఇక్కడ మనమేదో రాచి రంపాన పెడుతున్నట్లు! అది నాకు నచ్చదు!" అంది మంచం మీద కొంచెం దూరంలో కూర్చుంటూ.

"ఏమిటో దానిది వెర్రి అభిమానం! అక్కడ వున్నంత కాలమూ మనం ఎలా ఉన్నామో అని ఆరాట పడుతుంది. చూసేదానివిగా! రామం గాడిచేత వారానికి ఒక ఉత్తం రాయించేది మనం జవాబు రాయకపోయినా సరే! వదినగారు నీలా అసూయ పడేవారా? అమ్మ పూర్వకాలం మనిషి! ఎక్కడి మాటలు అక్కడ చెప్పి మసలుకొనే గడుసుతనం తెలియదు!"

"ఏమో ఆ నంగనాచి కబుర్లు ఆ నక్క వినయాలు నాకు నచ్చవ్! తెలియవు కూడా!" అంది చెక్కపొడి అందిస్తూ.

"అది సరే! నీ మెడలో గొలుసు కనపడదేం?"ఆమె బోసిమెడ చూస్తూ అడిగాడు.

ఆమె జవాబు చెప్ప లేదు.

"ఒరే రావుడూ! నిద్ర పోతున్నారేవిట్రా?"

గుమ్మం అవతల నుంచి వచ్చిన తల్లి కేక విని చటాలున మంచం దిగాడు రామారావు.

శాంత కూడా మంచందిగి భర్తను ఆపుతూ అంది, మెల్లిగా "చూసారా! ఆమె మన మాటలు వింటారని అన్నానా?"

"ఛ! నోర్ముయ్! చాటుగా వినేదైతే కేక ఎందుకు వేస్తుంది?" ఆమెని తప్పించుకొని తలుపు తీసాడు.

"రా అమ్మా! ఇంకా నిద్రపోలేదా?" అడిగాడు వెనక్కు జరుగుతూ.

"ఎలా నిద్రపడుతుందిరా! మధ్యాన్నం నుంచి నాదృష్టి అంతా భాస్కరం మీదనే! వెర్రిబాగులవాడు ! ఎంత సతమతమవుతున్నాడో యేమో! నలుగురు సంతానం! విశాఖపట్నం కాపరం అంటే మాటలా! ఫస్టుతారీఖు వచ్చేసరికి అంతా వచ్చిపడతారు. మర్నాటికి అంతా ఆఖరు. శనగలు తిని చెయ్యికడుక్కొన్నట్లే!" వాపోయింది ఆమె.

"ఇలా కుర్చీమీద కూర్చో అమ్మా!" కుర్చీని తన మంచానికి దగ్గరగా లాగి తాను మంచం మీద కూర్చున్నాడు, ఆమె కూర్చోంది. శాంత దూరంగా టేబిలు నానుకొని నిలబడింది. తల్లి వైపు చూశాడు.

"రావుడూ! నీకూ డబ్బుయిబ్బందే? రేపు జీతంలోపంపిస్తే! ఓపనిచెయ్యరా!"

"ఏమిటమ్మా?" ఆత్రుతగా అడిగాడు.

శాంత కుతూహలంగా వింటూ వుండి పోయింది.

"మీ చెల్లెలు పెళ్ళికి చేసిన బాకీ యింకా రెండువేలు అలాను వుండి పోయింది. పాపం వాడు నెలనెలా వంద రూపాయలు కడుతున్నాడు పిల్లలతో బాధ పడుతూ! మన యిల్లు అమ్మేస్తే సరి! ఆ పల్లెటూరిలో మనం వెళ్ళి కాపురం వుంటామా ఏమైనానా! అద్దె పాతిక రూపాయిలేగా వస్తోంది!"

ఆమె సలహా నచ్చలేదు రామారావుకి.

"అవి తీరుబాటుగా చూసుకోవాల్సిన పనులమ్మా! ఇప్పుడు నిమిషాలమీద జరుగవ్! రెండు రోజుల్లో డబ్బు కావాలంటున్నాడు అన్నయ్య!...." అని శాంత వైపు తిరిగి.

"శాంతా! నీ గొలుసు కనబడదేం? తీసేశావా?"

"నేనేమీ తీసేసి దాచేసుకోలేదు!" సరిగా నిలబడుతూ జవాబిచ్చింది విసురుగా.

'మరి?'

"డాక్టరుగారి భార్య లలితమ్మగారు వాళ్ళ తమ్ముడి పెళ్ళికి మద్రాసు వెళ్ళారు మధ్యాహ్నం. నా గొలుసు యిమ్మంటే యిచ్చా! పది రోజులు దాకా వారు రారు!"

"అవిడకే వున్నాయిగదే! మెడనిండా నగలు గంగిరెద్దులా! నీ గొలుసే కావాల్సొచ్చిందీ!"

సమయానికి లేకపోయిందే అన్న బాధతో అన్నారు పార్వతమ్మగారు.

తోకతొక్కిన పాములా లేచింది శాంత.

"నేనేం అబద్ధాలు ఆడుతున్నాననా మీ ఉద్దేశం. లలితమ్మ వాళ్ళ చెల్లెలి కూతుర్ని కూడా పెళ్ళికి తీసుకెళ్తోందట. ఆమె మెడబోసిగా వుందని అడిగితే ఇచ్చా! మధ్యాహ్నం పెళ్ళికి వెళ్తూ వచ్చింది. మీరూ చూసారుగా! మీకు నా మీదెప్పుడూ అనుమానమే! అసలు నే నంటేనే మీకు కిట్టదు!" చరుగుమంది అత్తగారిమీద.

"ఇదిరా బాబూ! నీ పెళ్ళాంతో అవస్థ. నేనేం మాట్లాడినా పెడార్థంతీసుకొని మీద కొస్తుంది. నీకెలా తోస్తే అలాచెయ్! నేపోతున్నా! ఆయనకేం! మహారాజులా పోయారూ బతికి పోయారు! బతికున్న నేను నిమిష నిమిషానికి చస్తున్నా! పిల్లలతో మాట్లాడకూడదు!"

తల్లి కంట నీరు పెట్టుకోవడం చూసిన రామారావు భార్య మీద విరుచుకుపడ్డాడు,

"వాళ్ళ బంధువులమ్మాయికి ఇచ్చానని ముందే చెబితే నీసొమ్మేం పోయింది?"

"మీరింతలా ఆరాతీసి రాద్ధాంతం

---

ఉచితం !! **ముత్యాల సరాలు** FREE!!

# గుడ్డి నమ్మకాలు

ఎటువంటి సాధారణ వ్యక్తిలోనైనా దేశాభిమానము రేకెత్తించుటకు నెపోలియన్ చక్రవర్తికున్న ప్రతిభ సాటిలేనిది. ఇలా తన బుద్ధికుశలతను చూపినప్పుడెల్లా ఆయన ఒక కథ చెప్పేవాడు. ఒక మారుమూల పల్లెకు తాను వెళ్ళినప్పుడు, అతనికి ఒక సైనికుడు తటస్థపడ్డాడు. అతడు యుద్ధములో ఒక చేతిని పూర్తిగా పోగొట్టుకొనియున్న కూడా సైనికుని ఉడుపును ధరించుకొని, దానిమీద, యుద్ధములో తాను చూపిన ధైర్య సాహసముల కోసం తనకు బహూకరింపబడిన Legion of honour పథకమును ధరించుకొని, ఒంటిచేతితో ఠీవిగా నిలబడియున్నాడు. "ఈ చేతిని ఏ యుద్ధములో పోగొట్టుకున్నావు" ప్రశ్నించాడు నెపోలియన్. సైనికుడు ఏ ఊరిలో ఏ యుద్ధములో ఆ చేతిని పోగొట్టుకున్నాడో దానిని విశదంగా తెలియబరిచాడు. ఈ Legion of honour పథకాన్ని దానికోసమే బహూకరించారని పలికాడు. అందుకు నెపోలియన్ దేశం కోసం రెండు చేతులను సమర్పించకపోయ్యానే అని తలంచే ధీరయోధునివలె కనబడుతున్నావు. ఒకవేళ నీవలా రెండవచేతినికూడ సమర్పించియున్నట్లయితే, ఇటువంటి అమూల్యమైన మరో పథకాన్ని నీకు బహూకరించియుండేవాడిని" ఆ మాటవిన్న వెంటనే ఆ ధీరసైనికుడు ఒరలోనుండి కత్తిలాగి మరో చేతినికూడ నరికివేశాడు. ఈ కథ ఒకరినుండి ఒకరికి ప్రాకిపోయి చివరికి దేశమంతా ప్రాకిపోయింది. అందరూ గుడ్డిగా నమ్మారు. చివరికి ఒక బుద్ధిమంతుడు "ఒంటిచేతితో ఇదెలా సాధ్యం" అని ప్రశ్నించాడు. ఎంతటి జ్ఞానులనైన, గుడ్డివారుగాచేసి వారిని నమ్మించి మోసగించి, వేలకువేలు లాభంపొందేవారెంతోమందియున్నారు.

మతముల్లో అంతే. కనీసం "బైబిలు" గ్రంథాన్ని ఒకసారికూడా పఠించకుండా క్రీస్తు ప్రభువును, అతని మతాన్ని, అతనియందు విశ్వసించినవారిని, అతన్నిగూర్చి వ్రాసేవారిని దుయ్యబటడం అనేకులకు వేడుక.

ఎంతమంది విసర్జించిన, హేళనచేసిన, దుయ్యబట్టినా క్రీస్తవమతం లోకమంతా వ్యాపిస్తూనే ఉంది మనుష్యుల క్రియలను మనుష్యులు అంతమొందించగలరేమోగాని, దైవ కియలు ఏమనుష్యుడూ అంతమొందించలేడు ఏసుక్రీస్తునందు విశ్వసించు ప్రతి వ్యక్తికి. ఈ "సువార్త" రక్షణ కలిగించు దేవుని శక్తియైయున్నది మరి పాపములో జీవిస్తున్నవారికి ఈ సిలువనుగూర్చిన వార్త వెర్రితనముగనే కనిపిస్తుంది.

—చదలవాడ చంద్రమతీదేవి


ఉచితం ఉచితం ఉచితం

మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలంటే. ఒక పోస్టు కార్డు మీద మీ అడ్రసు స్పష్టంగావ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము.

Hope

ఎస్. జాన్ డేవిడ్,
నిరీక్షణ,
పోస్టుబాక్సు : 12,
చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా (A. P.)
A. M. G.

Gospal Message inserted by Mr. S. John David for A. M. G. Through Hope Advertising.

చేసి అని ముందే తెలిస్తే మొదటనే చెప్పి ఉండేదాన్ని!"

ఠక్కున జవాబిచ్చింది శాంత.

"బాబూ! నేవస్తా! ఆ గదిలో పిల్లలు వొంటరిగా పడుకున్నారు!" అంటూ నిష్క్రమించారు పార్వతమ్మగారు.

ఆ రాత్రి రామారావుకి నిద్ర పట్టలేదు. తనను ఎన్నోసార్లు ఆదుకొన్నాడు అన్నయ్య. మొట్టమొదటసారిగా తనను సహాయం కోరాడు. నెలరోజుల్లో సర్దుకొని తిరిగిచ్చేస్తానన్నాడు. నిజానికి అన్నయ్య చేసిన సహాయాన్ని తిరిగి తను ఎన్నడూ చెల్లించలేదు, అతను అడగనూ లేదు. ఎల్లుండి జీతం అయిదు వందలు అందుతుంది. అదికట్టేస్తే తనకూ యిబ్బందే. పరిపరివిధాల ఆలోచించాడు. ఏమీ దారి కనబడలేదు.

మర్నాడు ఉదయం ఆఫీసుకెళ్తూ టేబిలు డ్రాయరు లాగాడు పెన్‌కోసం; ఇన్సూరెన్సువారి నుంచి వచ్చిన రసీదు కనబడింది. అతని కళ్ళు ఆనందంతో మెరిసాయ్! పోలసీ మీద లోను అప్లై చేస్తే! ఆఫీసు వూళ్ళోనే వుంది. తన ఫ్రెండు అందులో ఆ సెక్షనులో వున్నాడు. ఒకటి రెండు రోజుల్లో శాంక్షను అవచ్చు! ఎవర్నీ అడగక్కర్లేదు. తర్వాత తిరిగి చెల్లించే యొచ్చు! రెండో కంటికి తెలియకుండా చేసెయ్యాలి అనుకొన్నాడు. వంటింట్లో అత్తా కోడళ్ళిద్దరూ భోజనాలు చేస్తున్నారు. అదే సమయం అనుకొని శాంత పెట్టితెరిచి అట్టడుగున వున్న పాలసీని బయటకు లాగాడు, ఆ కవరుతో బాటు ఓ బంగారు గొలుసు కూడా బయటకొచ్చింది. చేతిలోకి తీసుకొని పరీక్షగా చూసాడు. శాంతదే! విషయం అర్థం అయింది. బయట పెడితే చాలా పెద్ద గొడవవుతుంది. దానికన్నా తాను చేయబోయే పనే మేలు అనుకొన్నాడు. గొలుసుని యథాస్థానంలో పెట్టి పాలసీని తీసుకొని బయలుదేరాడు. ఆఫీసుకెళ్ళి కలవుపెట్టి బయటకు వస్తూంటే మెసింజరు టెలిగ్రాం అందించాడు.

"మనీ అడ్జస్టెడ్ డోన్ వర్రీ" —

—భాస్కరం.

తేలిగ్గా నిట్టూర్చి టెలిగ్రాం జేబులో పెట్టుకొని తిరిగి ఆఫీసులోకి పోయాడు.

* * *

"శాంతా! డబ్బు అందడానికి వారం పదిరోజులు పట్టేలా వుంది! ఎలా?" అయోమయంగా చూస్తూ అన్నాడు రామారావు.

"ఎలాగండీ! బ్యాంకు ఉద్యోగం చాల మంచిదండి! రెండు వేలు డిపోజిట్టు కట్ట



"కళాస్రష్ట మైకెల్ ఏంజిలో"

చిత్రం : రావాడ కృష్ణ, రంగంపేట

లేక ఉద్యోగం వొదులుకొంటామా! ఎలాగో చూడాలి గానీ? పాపం వెర్రి నాగమ్మ వాడు వుద్యోగంలో జాయిన్ అయి పోయినట్లే అందరితోనూ చెప్తున్నాడు."

మరింతగా బాధపడుతూ అంది శాంత.

"అత్తగారుంటే ఎంత బావుణ్ణు" మరల శాంతే అంది భర్త మౌనంగా వుండిపోవడం చూస్తూ.

"మనిషి వున్నప్పుడు విలువలు తెలియవ్!" అన్నాడు నిర్వేదంగా.

"ఏదో ఆలోచించండి. ఉద్యోగం వదులు కొంటామా!"

"పి. ఎఫ్. లోనుకి అప్లయిచేశా! ఆఫీసరు ఊళ్ళోలేడు! పది రోజులు దాకా తిరిగి రాడు! అయినా బాలను ఆరువందలే వుంది. మణి పెళ్ళికి అంతా వాడేసా!"

"ఏవండీ!" అని ఆగింది ఏదో చెప్పబోతున్నట్టుగా.

ఏవిటో చెప్పమన్నట్టు చూసాడు రామారావు.

"పోనీ బావగారిని అడిగిచూస్తే! ఓసారి విశాఖపట్నం వెళ్ళిరాకూడదూ!"

"విమలాపురంలోని యిల్లు అమ్మగా వచ్చింది ఎనిమిది వేలు!" నీకూ నాకూ ఉన్నది ఒక్క కూతురేకదా! మంచి సంబంధంవదులుకోవద్దు—ఆయిల్లు అమ్మిన డబ్బంతా కట్నంగా యిచ్చేయ్! నాకేమీ అక్కర్లేదన్నాడు అన్నయ్య! పైగా తన చేతివి వెయ్యి రూపాయిలు ఖర్చుచేసాడు. అమ్మ పోయినప్పుడు ఖర్చులన్నీ అతనే పెట్టుకున్నాడు. నన్నొక పైసాకూడాఅడగలేదు! వెయ్యి రూపాయలు పైనే అయి వుంటాయ్! వాడ్ని యింకా ఏమొహం పెట్టుకొని అడగమంటావ్? నీకున్న ఒక్క గొలుసూ కూతురికిచ్చేసావ్! అది అమ్మితే పదిహేను వందలయినా వచ్చి వుండేది!

"అంత కట్నం యిస్తూ బోసి మెడతో కన్యాదానం చేస్తే బాగుండదని అందరూ అంటే యిచ్చేసా! దానికి నన్నేం చెయ్యమంటారు?... అదిగో నానాజీ వస్తున్నాడు. చూడండి ఎంత ఆనందంగానూ హుషారుగానూ తిరుగుతున్నాడో! ఈ సంగతి తెలిస్తే ఏడుస్తూ కూర్చుంటాడు!"

"అమ్మా నాన్నగారొచ్చారా?" లోనికి అడుగు పెడుతూ గట్టిగా అడిగాడు నానాజీ.

వుత్సాహంతో వురకలు వేస్తూన్న కొడుకుని చూసి ఏమీ మాట్లాడలేక పోయారు తల్లి దండ్రులు!

"ఓహ! నాన్నగారిక్కడే వున్నారా!" ఆఫీసు నుంచి యింకా రాలేదేమో అనుకున్నాను!"

తండ్రిని చూసిన అతను మరీ వుత్సాహం పొందాడు.

"లేదురా! ఆఫీసు కెళ్ళలేదు ఈవేళ!" అన్నాడు తండ్రి నిరుత్సాహంగా.

"నాన్నగారూ! అమ్మా! వినండి! మాంచి శుభవార్త!" అన్నాడు మెరిసిపోయే కళ్ళతో.

"చెప్పావు కదురా! నీకు ఉద్యోగం అయిందని!" హీన స్వరంతో అంది తల్లి.

"అది కాదమ్మా! మరో మంచి శుభవార్త!"అంటూ జేబులోంచి టెలిగ్రాం తీసి తండ్రికి అందించాడు. ఆత్రతగా విప్పి చదివాడు రామారావు.

"మైసెల్ఫ్ ఎరైవింగ్ టుమారో విత్ మనీ! బి ప్రిపేర్డ్" — భాస్కరం.

రామారావు ఆనందంతో ఊగిపోయాడు.

"ఏరా? ఉత్తరం రాసావా?" సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అవుతూ ప్రశ్నించాడు, కొడుకుని.

"అవునాన్నగారూ!" అన్నాడు వుత్సాహంగా.

తండ్రీ కొడుకుల సంభాషణ అర్థం కాలేదు శాంతకి.

"ఏవిటండీ టెలిగ్రాం?" భర్త చేతిలోని కాగితం అందుకోబోయింది.

"రేపు అన్నయ్య వస్తున్నాడు!" అన్నాడు ఆమెకు టెలిగ్రాం అందిస్తూ.

★